TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ


తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 54 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.17.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## కొత్త డిస్కంకు ఓకే

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మరో నూతన విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. మంగళవారం ఇంధనశాఖపై సమీక్ష సందర్భంగా అధికారులు కొత్త డిస్కం ప్రతిపాదనల్ని సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థలు ఉన్నాయి. కొత్త డిస్కం ఏర్పాటుతో వీటి సంఖ్య మూడుకు చేరనుంది. అధికారుల ప్రాథమిక ప్రణాళికల ప్రకారం వ్యవసాయం, మేజర్, మైనర్ లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామీణ మంచినీటి సరఫరా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో మంచినీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ వినియోగాన్ని కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. మూడవ డిస్కంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పీపీఏ) కేటాయింపులు, ఆస్తులు, బకాయిలు, ఉద్యోగులు, సిబ్బంది విభజన, తదితర అంశాలను సీఎంకు వివరించారు. దీనిపై ఆయన పలు సూచనలు చేశారు. మంత్రివర్గ ఆమోదం తర్వాత కొత్త డిస్కం ఏర్పాటుపై ముందుకు వెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇప్పుడు ఇచ్చిన ప్రణాళికలపై మరోసారి పునరాలోచన చేసి, మరింత సమర్థవంతమైన ప్రణాళికను సిద్ధం చేయాలని చెప్పారు. ఆ తుది ప్రణాళికపై చర్చించాకే మంత్రివర్గ ఆమోదానికి వెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని, విద్యుత్ కేటాయింపులు జరపాలని సూచించారు. సమీక్షలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, టీజీ జెన్‌కో సీఎమ్‌డీ హరీశ్, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ, టీజీఎన్పీడీసీఎల్ సీఎమ్‌డీ వరుణ్‌రెడ్డి, టీజీ రెడ్కో చైర్మెన్ శరత్ తదితరులు పాల్గొన్నారు.



కరెంటు, ఇతర కేబుల్స్ అండర్‌గ్రౌండ్‌లోనే

సమీక్ష సందర్భంగా విద్యుత్ అధికారులు గ్రేటర్ హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ విధానంపై ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. దీనికి సంబంధించిన డీపీఆర్ తయారీ పైనా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ కేబులింగ్‌తో పాటు కోర్ అర్బన్ రీజియన్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్లను అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. ఓవర్ లోడ్ సమస్య తలెత్తకుండా లోడ్ రీప్లేస్‌మెంట్ చర్యలు చేపట్టాలని చెప్పారు. సబ్ స్టేషన్ కెపాసిటీ కంటే ఒక్క కనెక్షన్ కూడా ఎక్కువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడ అవసర మైతే అక్కడ సబ్‌స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచుకోవాలనీ, దీనికోసం ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని చెప్పారు. విద్యుత్ కేబుల్స్‌తో పాటే ఇతర కేబుల్స్ కూడా అండర్ గ్రౌండ్ కేబులింగ్ వ్యవస్థను ఉపయోగించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీనికోసం బెంగుళూరు పాటు ఇతర రాష్ట్రాల్లోని అండర్ గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని చెప్పారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి అండర్‌గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్టు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే వచ్చే రెండున్నరేండ్లలో కోర్ అర్బన్ రీజియన్‌లో అండర్ గ్రౌండ్ కేబులింగ్ పూర్తి అయ్యేలా ప్రణాళికలు ఉండాలని దిశానిర్దేశం చేశారు.

'సోలార్'ను ప్రోత్సహించండి

రాష్ట్రంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఇంధనశాఖ అధికారులు కొండారెడ్డిపల్లిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన మోడల్ సోలార్ రూఫ్‌టాప్ విలేజ్ పనుల వివరాలను ఆయనకు వివరించారు. ఇందిరా సోలార్ గిరి జల వికాసం ద్వారా రైతులకు సోలార్ పంప్ సెట్లను అందించాలని సీఎం ఆదేశించారు. వ్యవసాయ పంపుసెట్లకు కంటైనర్ బేస్డ్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలనీ, మహిళా రైతులకు సోలార్ విద్యుత్ అదనపు ఆదాయాన్ని సమకూర్చేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. ప్రభుత్వ స్కూళ్లు, జూనియర్, డిగ్రీ కళాశాలు, ప్రభుత్వ భవనాలకు సోలార్ విద్యుత్ ఏర్పాట్ల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పునరుత్పాదక విద్యుత్ తయారీలో వీలైనంత ఎక్కువ పెట్టుబడులను ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు.

## మానవీయ కోణంలో భూ సమస్యల పరిష్కారం



నల్లగొండ : అమృత్ తెలంగాణ: దశాబ్దాల కాలంగా భూములను సాగు చేసుకుంటున్న వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చిన్న చిన్న సమస్యలను జఠిలం చేయొద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 40-50 ఏండ్ల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీ శాఖకు చెందినవని అధికారులు కొర్రీలు పెడుతున్నారన్నారు. ఈ అంశంపై రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్టులో భాగంగా నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి (సాగర్) మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించామన్నారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేసినట్టు చెప్పారు. మొత్తం 23వేల ఎకరాల్లో సర్వే నిర్వహించి.. అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించామన్నారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసుపుస్తకాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్టు గుర్తించి వాటిని రద్దు చేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతుబీమా తదితరాలు రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాల అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో మాజీ మంత్రి కె.జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కె.జయవీర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, రెవెన్యూ శాఖ సెక్రెటరీ డిఎస్.లోకేష్‌కుమార్, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో మహిళా పాలసీ

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదనీ, వారి కోసం త్వరలో ఒక పాలసీ రూపొందిస్తామని రాష్ట్ర మంత్రులు డాక్టర్ డి. అనసూయ (సీతక్క), కొండా సురేఖ అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందనీ, ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం లోగో ఆవిష్కరించారు. మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. మహిళలకు ఎన్నో సవాళ్లున్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా రాణిస్తున్నారని కొనియాడారు. మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత అనీ, ఒకవైపు కుటుంబ బాధ్యతలు మరొకవైపు వృత్తి బాధ్యతలను ఏకకాలంలో నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. మహిళలు తమ ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు 67 లక్షల మంది మహిళలతో పని చేస్తున్నాయనీ, వివిధ రంగాలలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నాయని చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించాయని



వివరించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ%'ా%సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగుల కృషి కీలకమన్నారు. సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాల పునాదుల మీద అధికారంలోకొచ్చిన కాంగ్రెస్

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: అబద్ధాల పునాదుల మీదే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మోసమనేది ఆ పార్టీ నైజమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన భద్రాచలం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ మోసాన్ని ప్రజలకు వివరించడంలో తాము విఫలమయ్యామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చెప్పుకోలేకపోయామని తెలిపారు. కాంగ్రెస్ ఇప్పుడు చేస్తున్న తీరుగా అప్పుడు ప్రతిపక్షాలను తాము



అణచివేసి ఉంటే, ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా కాంగ్రెస్‌కు నాయకులు దొరక్కపోయేవారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలు ఎందుకు పిరికివాళ్లుగా మారిపోయారో చెప్పాలని అన్నారు. వారి విషయంలో సీఎంకు నిజంగా ధైర్యముంటే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, ఉప ఎన్నికలకు పోవాలంటూ సవాల్ విసిరారు. గత దీపావళికి 'బాంబులు పేలబోతున్నాయి అంటూ మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు మళ్ళీ దీపావళి వచ్చిందని, అయితే ఇంకా బాంబులే పేలలేదని ఎద్దేవా చేశారు. తంతే గారెల బుట్టలో పడ్డట్టు పొంగులేటికి లక్కీలాటరీలాగా మంత్రి పదవి దక్కిందని ఎద్దేవా చేశారు. అహంకారంతో మాట్లాడుతున్న ఆయన మళ్లీ పాలేరులో గెలవగలరా? అని ప్రశ్నించారు.


## నిమ్స్‌లో చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్లు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నిమ్స్ వైద్యులు చేస్తున్న కషి అభినందనీయమని బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ అన్నారు. వైద్యుల కషి, పట్టుదల వల్ల చిన్నారుల గుండెలు పదిలంగా మారుతున్నాయన్నారు. నిమ్స్‌లో ప్రముఖ బ్రిటన్ వైద్యులు డాక్టర్ దన్నపనేని రమణ, నిమ్స్ కార్డియో థోరాసిక్ విభాగాధిపతి డా.అమరేశ్వరరావు సారథ్యంలో చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న గారెత్ విన్ ఓవెన్ సోమవారం హైదరాబాద్ పంజగుట్టలోని నిమ్స్ మిలీనియమ్ బ్లాక్‌లో పీడియాట్రిక్ కార్డియాలజీ విభాగాన్ని పరిశీలించారు. ఇక్కడ చిన్నారులకు అందుతున్న వైద్యం పట్ల ఆరా తీశారు. అత్యుత్తమ సేవ చేస్తున్నారని రమణను ఆయన ప్రశంసించారు. పుట్టుకతోనే గుండె



సమస్యలతో బాధ పడుతున్న చిన్నారుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ సహకారంతో ఉచితంగా వైద్యం అందించి వారికి కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారనీ, ఇలాంటి ఉత్తమ కార్యక్రమంలో బ్రిటన్ వైద్యులు పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ నగరి బీరప్ప మాట్లాడుతూ గత మూడేళ్ల నుండి తెలంగాణ ప్రభుత్వం, నిమ్స్ గుండె విభాగాధిపతి డాక్టర్ అమరేశ్వర్ రావు సహకారంతో వందలాది గుండె ఆపరేషన్లు విజయ వంతంగా పూర్తి చేసినట్టు తెలిపారు. గుండె జబ్బులతో బాధపడుతున్న చాలా మంది చిన్నారులు చికిత్స కోసం తెలంగాణ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తున్నారని చెప్పారు.



# నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.





రిజిస్టర్ ని పరిశీలిస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ముందుగా మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్, భోజనం నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు సేకరించారు. అనంతరం లాబొరేటరీ, స్కానింగ్ కేంద్రం, ఇన్‌వార్డు, అవుట్‌వార్డు, ఆపరేషన్ థియేటర్, ఓపి వార్డు, బాలింతల వార్డులను సందర్శించి రోగుల పరిస్థితి, అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులకు పలు సూచనలు చేస్తూ గర్భిణీలకు, బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలు సమయానికి అందించాలన్నారు. ప్రసవాల సమయంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులతో మృదువుగా, శ్రద్ధగా వ్యవహరించి, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రోగుల విశ్వాసాన్ని నిలబెట్టాలని కలెక్టర్ సూచించారు ఈ తనిఖీలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆసుపత్రి పర్యవేక్షకులు సరోజ, వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫైనాన్సు కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పుష్పగుచ్ఛం అందిస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు హాజరయ్యేందుకు జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను, ఆర్ / వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రేపటి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లపై వాకబు చేశారు.

# జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఏర్పడిన వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులు, తదితర వాటి పరిస్థితి పై సమీక్షించేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మున్సిపాలిటీ, నీటిపారుదల శాఖలతో సమావేశం నిర్వహించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సమావేశంలో వరదల ప్రభావంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం గా పరిష్కరించేందుకు తాత్కాలిక, శాశ్వత చర్యల పై సుదీర్ఘంగా అధికారులతో చర్చించారు. ముఖ్యంగా మావల చిన్న చెరువు, ఖానాపూర్ ట్యాంక్ నుండి నీరు మితిమీరిన నేపథ్యంలో ఏర్పడిన సమస్యలను కలెక్టర్ సవివరంగా అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా నీటిపారుదల, మున్సిపాలిటీ శాఖల అధికారులను సంయుక్తంగా ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, తగిన ప్రతిపాదనలను సిద్ధం చేసి వీలైనంత త్వరగా ప్రభుత్వానికి సమర్పించాలని ఆన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు కలెక్టర్ కువివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవీన్ రాజు, ఇరిగేషన్ అధికారి విఠల్, తదితరులు పాల్గొన్నారు

# మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యం లో 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ - 2025 కు సంబంధించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయం లో మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు .






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధిఈ సందర్భంగా 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ – 2025 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి, అక్టోబర్ 16 వరకు కార్యక్రమాలు నిర్వహణకు పలు సూచనలు సలహాలు చేశారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుపుకునే రాష్ట్రీయ పోషణ్ మాహ్ యొక్క 8వ సంచిక ఈ సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16, 2025 వరకు జరగనుందనీ ఈ కార్యక్రమం భాగంగా మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో వివిధ కమ్యూనిటీ సెన్సిటైజేషన్ కార్యకలాపాలు చేపట్టబడ్డాయన్నారు ఈ సంవత్సరం పోషణ్ మాహ్ క్రింది ముఖ్య అంశాలపై దృష్టి సారించనుందని ఊబకాయాన్ని నివారించడం చక్కెర, ఉప్పు , నూనె వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కల్పించటం. ప్రారంభ బాల్య సంరక్షణ – విద్య (ECCE) , "పోషణ్ భీ పఢాయ్ భీ (PBPB)" చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి సరైన పోషణతో పాటు విద్యా మౌలికతను మెరుగుపరచడం. శిశు చిన్నపిల్లల ఆహారం (YCF) పద్ధతులు 6 నెలల నుంచి 2 సంవత్సరాల చిన్నారుల ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం. పురుషుల–స్ట్రీమింగ్ పోషణ అంశాల్లో పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం. అట్టడుగు వర్గాల సాధికారత, స్వయం సమృద్ధి కోసం సామాజిక చైతన్యం. కన్వర్జెంట్ చర్యలు డిజిటలైజేషన్ వంటి అంశాలపై వివిధ శాఖల సమన్వయంతో సేవల అందుబాటు మెరుగుపరచడం డిజిటల్ సాధనాల వాడకాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమాల ద్వారా పోషణపై సుదీర్ఘమైన, స్థిరమైన మార్పు తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుందని, పోషణ మాహ్ కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యం లో ఆరోగ్య – కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ "స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్" అనే కీలకమైన ఆరోగ్య ప్రచారాన్ని ప్రారంభిస్తోంది, ఇది సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2025 వరకు గాంధీ జయంతి రోజున ముగుస్తుంది. ఈ అభియాన్ ద్వారా మహిళల ఆరోగ్యం సాధికారత జాతీయ పురోగతికి కేంద్రీకృతమై ఉందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో దీనిని జాతీయంగా ప్రారంభిస్తారు. ఇది మహిళా / శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పాటించే "పోషణ్ మాహ్"తో సన్నిహితంగా పనిచేస్తుంది. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో నిర్వహించే ఆరోగ్య శిబిరాల ద్వారా ఆరోగ్య సేవల సంతృప్తిని సాధించడం అభియాన్ లక్ష్యం.

ఈ శిబిరాలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (AAMS-SHC\T / PHC\T / UPHCలు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (CHCలు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHCలు) మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (UPHCలు) సహా దేశవ్యాప్తంగా ఉన్న ఇతర ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో నిర్వహిస్తారు. బుధవారం ప్రారంభ రోజున జిల్లాలో MEGA క్యాంప్‌తో సహా సుమారు 3500 స్పెషలిస్ట్ క్యాంపుల లక్ష్యం ప్రణాళిక చేయబడింది, దీని ఫలితంగా రాష్ట్రంలో 33 మెగా క్యాంపులు నిర్వహించబడతాయి. జిల్లా వారీ క్యాంపు కేటాయింపుల వివరాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో dwo మిల్కా, జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీనగర్ కాలనీవాసుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి



అమృత్ తెలంగాణ కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ లోని రేకుర్తి లో గల కాళోజీనగర్ లో నివాసముంటున్న కాలనీ వాసుల పలు సమస్యలను జిల్లా పాలనాధికారి పామేల సత్పతి, దృష్టికి తీసుకువెళ్లిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి . వారి వెంట పలువురు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సోగుల సుదర్శన్ సన్మానించిన రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

అమృత్ తెలంగాణ మంచిర్యాల ప్రతినిధి చెన్నూర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత TTU అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సోగల సుదర్శన్ . గడ్డం వివేక్ వెంకటస్వామి మైనింగ్ / కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది. పేద బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం, వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దిశలో విధులు నిర్వహించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని పొందడం అభినందనీయం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు చేపడుతుందని అన్నారు.అందరికీ అంతరాలు లేని విద్యావిధానం రావలని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్,భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాజాడే ప్రజ్ఞ కుమార్, పాశం రాఘవేంద్ర మాల సంక్షేమ సంఘ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు కూన రవి కుమార్,తోగరి సుధాకర్ మాల సంక్షేమ సంఘ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు,దాసరి వెంకటరమణ,వెంకటేశ్ లు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికుల రెగ్యూలర్ కోసం పోరాటాలు

## మున్సిపల్ యూనియన్ జిల్లా 4వ మహాసభల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగం రాజమల్లు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మున్సిపల్ వర్కర్స్ /ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం ) జిల్లా 4వ మహాసభలు మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగాయి . మహాసభలకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగం రాజమల్లు ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడుతూ , మున్సిపల్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు . కాంట్రాక్టు ,ఔసోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యూలర్ చేయాలనీ అయన డిమాండ్ చేశారు . కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా నిలువు దోపిడీ చేస్తుందన్నారు . ఆదిలాబాద్ మున్సిపాలిటీలో ఈ.ఎస్.ఐ . డబ్బులు కట్ చేస్తున్న వైద్య సదుపాయాలు కల్పించడం లేదు అన్నారు . కార్మికులకు దుస్తులు ,బూట్లు లాంటి సేఫ్టీ పరికరాలు అందించడంలో విఫలం అవుతున్నారని మండి పడ్డారు . పిల్లల పెళ్లిళ్లు ,కుటుంబ సభ్యులు మరణించిన వేతనాల్లో కోతలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఇలాంటి సమయాల్లో కనీసం 15 రోజుల వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు . కార్మికులపై రౌడీలు ,ఆకతాయిల దాడులు ఈ మధ్యకాలంలో పెరిగాయని వాటిని అరికట్టడంలో ,వారికి శిక్షలు పడేలా చేయడం అధికారులు ,ప్రభుత్వం చొరవ చూపకపోవడం బాధాకరమని అన్నారు . కార్మికుల హక్కుల సాధనకోసం , వారినీ రెగ్యులరైజ్ చేసేంత వరకు సీఐటీయూ సంఘం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ , జిల్లా సంఘం గౌవ అధ్యక్షులు దర్శనాల మల్లేష్ , సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొజ్జ ఆశన్న అన్నమొల్ల కిరణ్ సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు దర్శనాల నాగేష్ ,అగ్గిమల్ల స్వామి ,డ్రైవర్స్ యూనిటీ అధ్యక్షులు మెరుగు జనార్దన్ ,నాయకులు అజీమ్ , పేటన్న ,శ్రీనివాస్ ,బిక్షపతి , తదితరులు పాల్గొన్నారు . అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు .

# ఘనంగా పదోన్నతి-బదిలీల సన్మానోత్సవం




ఆర్మూర్:అమృత్ తెలంగాణ: నీటిపారుదల శాఖ సిఏడి డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని సప్తగిరి కన్వెన్షన్‌లో పదోన్నతి బదిలీల సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ నీటిపారుదల శాఖ ఎస్ఈ యశస్వి కామారెడ్డికి బదిలీ అయ్యారు, బి.రామారావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి సూపరింటెండెట్ ఆఫ్ ఇంజనీర్ గా నిజామాబాద్ కు పదోన్నతిపై బదిలీ కాగా, ఎం.డి.సాజిద్ అలీ సూపరింటెండెంట్ నుండి నాన్ టెక్నికల్ పర్సనల్ అసిస్టెంట్ గా బెల్లంపల్లికి పదోన్నతి బదిలీ అయ్యారు. లోక ప్రవీణ్ కుమార్ ఏఈఈ నుండి డీఈఈ గా పదోన్నతి బదిలీపై నిజాంసాగర్‌కు వెళ్లారు. వారి స్థానంలో మీర్జా నాజిర్ హుస్సేన్ ఎస్ ఈ,బి. పవన్ కుమార్ డిప్యూటీ ఎస్సీలకు స్వాగతం తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు భాను ప్రకాష్ ఎన్జీవోస్ నాయకులు కృష్ణమూర్తి, జాఫర్, శ్రీనివాస్, స్వామి,కమలాకర్,సురేష్లు మాట్లాడుతూ వరి సేవలను అభినందించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి రైతులకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా పేరు ప్రఖ్యాతలు గడించి,నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని నేటి కార్యక్రమానికి వచ్చిన అసిస్టెంట్ ఇంజనీర్లు సీనియర్ల ద్వారా పనిని నేర్చుకోవాలని అంకితభావంతో పనిచేసి మన డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈలు కృష్ణమూర్తి,శ్రీకాంత్, రవి కుమార్, సర్కిల్ డివిజన్ స్టాఫ్, బాల్కొండ డివిజన్ ,ఆర్మూర్ సర్కిల్ నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తన్నీరు వాసుకు ఘన సన్మానం

డిచ్‌పల్లి: అమృత్ తెలంగాణ: ఇందల్ వాయి మండల పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు డాక్టర్ సామల రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జిల్లా పద్మశాలి వసతి గృహ ఎన్నికల్లో మండలంలోని అమ్రాన్ పల్లి గ్రామానికి చెందిన తన్నీరు వాసు కల్చరల్ సెక్రటరీగా నియామకం పొందడంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు డాక్టర్ సామల రాజేష్ మాట్లాడుతూ మండల వాసికి జిల్లా పద్మశాలి వసతి గృహ కల్చరల్ సెక్రటరీగా నియమకం పొందడం అర్షన్యం అన్నారు రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు చిలివేరి గంగా దాస్, పల్లె రాజు,పేర్ల వెంకటరమణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి వహించాలి

**లాంగ్ పెండెన్సీ కేసులు త్వరగా పరిష్కరించి వీలైనంత త్వరగా ప్రజలకు న్యాయం చేకూర్చాలి**

**ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్ మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాటి పై దృష్టి సారించండి..**

**నెలవారి నేర సమీక్షా సమావేశంలో అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్**

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నెల వారీ నేర సమీక్షా సమావేశం లో భాగంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఈ రోజు నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, లాంగ్ పెండెన్సీ కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి కేసు పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలించి, ప్రజలకు న్యాయం ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు. అలాగే మహిళల భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వీటిపై నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, చట్టం–శాంతి పరిరక్షణ, అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో నేరాల నిరోధక చర్యలను కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో నేరాలపై పటిష్ట నిఘా కొనసాగించాలని, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావాలని ఎస్పీ, పోలీసు అధికారులకు సూచించారు.మరియు జిల్లాలో అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్,నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్ లో ఉండాలని సూచించారు.లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ఈ కేసుల ఛేదనకు సర్కిల్ పరిధిలో స్పెషల్ టీం లను ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా జిల్లాలో నేరాల సంఖ్యను తగ్గించేందుకు,నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న రౌడీ షీటర్లను ముందస్తుగా గమనించి వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక నిఘా అవసరమని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, సైబర్ మోసాలు,డ్రగ్ దుర్వినియోగం మరియు ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో,విద్యాసంస్థలలో అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని యస్.హెచ్.ఓ లకు సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆన్లైన్ లో వీడియో కాల్స్ చేసి, పోలీసు అధికారులం అంటే నమ్మరాదని, ఏ పోలీస్ అధికారి వీడియో కాల్స్ చేయరని గుర్తించాలని అన్నారు. డిజిటల్ అరెస్ట్ లు ఉండవు, ఫిజికల్ అరెస్ట్ మాత్రమే ఉంటుందన్నారు. సైబర్ స్లేవరీ పేరుతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఇతర దేశాలకు పంపి ఇబ్బందులకు గురిచేస్తారని అన్నారు. జిల్లా ప్రజలు ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి గంట (Golden Hour) లోపు 1930కు




కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. https://www.cybercrime.gov.in/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. దొంగతనం,ఆస్తి సంభందిత నేరాలకు సంబంధించి పాత నేరస్తులపై నిఘా ఉంచాలని కొత్తగా వచ్చిన అంబిస్ టెక్నాలజీని వినియోగించి, ఫాన్స్ ప్రింట్ ద్వారా కేసులను ఛేదించాలని అన్నారు. యన్.డి.పి.యస్. కేసులలో నేరస్తులపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేస్తూ, మద్యం తాగి వాహనాలను నడిపే వాహన దారీలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు,అన్ని స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అదిలాబాద్ ఎస్పీ కృతజ్ఞతలు.

**సైబర్ బాధితుడికి పది రోజుల్లో తిరిగి 41,800 అందేలా చర్యలు.**

**వెంటనే స్పందించి న్యాయం చేసిన జిల్లా సైబర్ యూనిట్.**

**ఎస్పీ గారికి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన బాధితుడు రాథోడ్ సునీల్**

**కడప సైబర్ సెల్ ద్వారా బాధితునికి తిరిగి డబ్బులు వచ్చేలా చర్యలు.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి వివరాలలో రాథోడ్ సునీల్ రిక్షా కాలనీకి చెందిన వ్యక్తి ఈనెల గత సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారికి తన అకౌంట్ లోకి రావలసిన 41 వేల 800 రూపాయలను వేరే అకౌంట్ లోకి వెళ్లిన సందర్భం పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సైబర్ బృందానికి బాధితునికి తిరిగి రావాల్సిన డబ్బులపై సూచనలు చేయగా, కడప సైబర్ క్రైమ్ బృందానికి సంప్రదించి తన అకౌంట్ లోకి రావాల్సిన డబ్బులను తిరిగి వచ్చే విధంగా కృషి చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధితుడు రాథోడ్ సునీల్ జిల్లా ఎస్పీ గారికి నేడు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. సైబర్ క్రైమ్ పై స్పందించి వెంటనే స్పందించి తనకు న్యాయం చేసిన జిల్లా



పోలీసు యంత్రాంగానికి ఎంతగానో కృతజ్ఞతలు అంటూ జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, సిబ్బంది రియాజ్, త్రిశూల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంట్రోల్ బియ్యం పై నిఘా కంట్రోల్ తప్పిందా ?


అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 16: పేద ప్రజల ఆహార భద్రత కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పంపిణీ చేస్తున్న కంట్రోల్ బియ్యం పై నిఘా కంట్రోల్ తప్పిందా అంటే అవును అనే అనిపిస్తుంది. పేదోడికి మూడు పూటలా తిండి పెట్టి కడుపు నింపేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ అవుతున్న రేషన్ బియ్యం పేదోడికి చేరినట్లే చేరి పక్కదారి పడుతున్నాయి. మెట్ పల్లి డివిజన్ లోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం,మెట్టుపల్లి మండలంలో అక్రమ బియ్యం వ్యాపారం జోరుగా సాగుతోంది. సన్న రకం బియ్యానికి అలవాటు పడిన ప్రజలు ప్రభుత్వం నుంచి తీసుకున్న రేషన్ బియ్యం ఎక్కువ మంది తినడం లేదనేది బహిరంగ రహస్యమే. ప్రభుత్వం అందించే బియ్యం వద్దు అనడం ఎందుకని ప్రతినెల రేషన్ దుకాణానికి వెళ్లి రేషన్ తీసుకుంటున్నారు. కొందరు ఏకంగా రేషన్ డీలర్లకు బియ్యం అప్పగించి నగదు రూపాయలు తెచ్చుకుంటున్నారని వినికిడి. ఉచిత రేషన్ బియ్యాన్ని ఎవరు తినకపోవడంతో లబ్దిదారుల వద్ద రేషన్ బియ్యం పేరుకుపోతున్నాయి. అదే అక్రమార్కులకు వరంగా మారింది. ఇంట్లో పేరుకుపోయిన రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు కొనుగోలుదారులకు విక్రయిస్తున్నారు. గతంలో 10 రూపాయలకు కొనుగోలు చేసిన దళారులు ఇప్పుడు 20 రూపాయలు చెల్లించి కొనుగోలు చేస్తున్నారంటే రేషన్ దందాలో లక్షల్లో చేతులు మారుతున్నాయి అనడానికి నిదర్శనం.

బియ్యం కొంటాం బియ్యం..

తెల్లవారింది మొదలు గ్రామాల్లో బియ్యం ఉన్నాయా,రేషన్ బియ్యం మేము కొంటామంటూ కొంతమంది మోటార్ సైకిల్ పై వచ్చి ప్రతి ఇల్లు తిరుగుతూ బియ్యం సేకరిస్తున్నారు. ఉదయం సేకరించిన బియ్యాన్ని గ్రామ శివారులోని నమ్మకస్తులైన ఇంట్లో పెట్టి చీకటి పడిన తర్వాత ద్విచక్ర వాహనం, ఆటోలలో వారి వారి ప్రాతాలకు తరలిస్తున్నారు. అలా వివిధ గ్రామాల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని బడా వ్యాపారులకు విక్రయిస్తున్నారు. రహస్య ప్రదేశాలలో నిలువ ఉంచిన బియ్యాన్ని అదును చూసి లారీల ద్వారా జిల్లాలు, రాష్ట్రం దాటిస్తున్నారు.

"పేదల బియ్యం గద్దలపాలు.."

మెట్ పెల్లి పట్టణానికి చెందిన ఓ అక్రమ బియ్యం వ్యాపారి డివిజన్ పరిధిలో రేషన్ బియ్యం అక్రమ రవాణాలో ప్రధాన సూత్రధారిగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. మెట్ పెల్లికి చెందిన ఓ వ్యాపారి డివిజన్ లోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం,మెట్ పల్లి మండలాల్లో రేషన్ బియ్యాన్ని సేకరించేందుకు కొన్ని బృందాలను ఏర్పాటు చేసి టన్నులకొద్ది బియ్యాన్ని జిల్లా దాటిస్తున్నట్లు వినికిడి.




"దాడులు అంతంతమాత్రమే ?

పేదల బియ్యం అక్రమంగా దారి మళ్ళించకుండా చర్యలు తీసుకోవాల్సిన పౌరసరఫరా శాఖ, పోలీసులు,విజిలెన్స్ అధికారులు ఆశించిన స్థాయిలో తనిఖీలు చేయడం లేదు. దీంతో అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. అరకొర తనిఖీలతో సరిపెట్టడమే కానీ పూర్తిస్థాయిలో అధికారులు తనిఖీలు చేసి అక్రమ రేషన్ బియ్యం రవాణాలను అరికట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. తనిఖీల సమయంలో పట్టుబడిన కొందరు అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనడంలో అధికారుల ఆంతర్యం ఏమిటనేది బహిరంగ రహస్యం. ఆయా శాఖలో పనిచేస్తున్న కొందరు అధికారులు సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతో వ్యాపారులు రెచ్చిపోతున్నారనే విమర్శలు సైతం డివిజన్ లో జోరుగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి సారించి పేదల బియ్యం పక్కదారి పట్టకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విడీసీల ఏర్పాటు రాజ్యాంగ విరుద్ధం.

**విడిసిల అక్రమాల పై కఠిన చర్యలు తప్పవు.**

**ఇప్పటివరకు 16 కేసులను నమోదు.**

**జైనథ్ మండలం ఆనందపూర్ నందు ఇసుక వేలం ఏర్పాట్లు చేసినందుకు వి డి సి లోని ఎనిమిది మంది సభ్యులపై కేసు నమోదు**

**చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే.**

**విడిసిల అక్రమ వసూళ్లకు దందాలకు సెటిల్మెంట్లకు అవకాశాలు లేవు.**

**ప్రజలు వీడీసీల వల్ల ఎలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వ యంత్రాంగాన్ని సంప్రదించాలి ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గ్రామ అభివృద్ధి కమిటీలు ప్రజలకు భారంగా, ప్రజల వద్ద న్యాయస్థానాన్ని ప్రభుత్వ యంత్రాంగాన్ని సంప్రదించకుండా గ్రామ అభివృద్ధి పేరుతో వసూలు చేయడం చట్ట వ్యతిరేకమని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. గ్రామ అభివృద్ధి పేరుట అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారంగా కేసులు నమోదు చేయబడతాయని అందులో భాగంగానే ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో ఇప్పటివరకు 16 కేసులను నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. గ్రామాలలో బెల్ట్ షాపులను కళ్ళు దుకాలను ఇసుక తవ్వకాలకు అనధికారికంగా అనుమతులు ఇవ్వడం వీడీసీలకు అర్హతలు లేవని స్పష్టం చేశారు. వారి అనుమతితో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్వహించే వారిపై మరియు విడీసీ లపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఎవరైనా గ్రామ అభివృద్ధి వలన ఇబ్బందులు ఎదుర్కొనే వారు దగ్గరలో ఉన్న తమ పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని భవిష్యత్తులో అసాంఘిక కార్యకలాపాలకు ఎలాంటి బహిష్కరణలకు వసూళ్లకు దందాలకు వీడీసీలు పాల్పడిన యెడల కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు తప్పవని తెలియజేశారు. ఇప్పటివరకు ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో 16 కేసుల నమోదు కాగా అందులో జైనథ్ సర్కిల్ పరిధిలో పది కేసులు, బోథ్ సర్కిల్ పరిధిలో 2 కేసులు, ఆదిలాబాద్ రూరల్ సర్కిల్ పరిధిలో 4 కేసులో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈరోజు జైనథ్ మండలం ఆనందపూర్ గ్రామానికి చెందిన 8 మంది పై కేసు నమోదు చేయడం జరిగిందని ఇసుక వేలంపాటకు ప్రయత్నించడం కారణంగానే వీరిపై ఎక్స్టార్షన్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# హత్య కేసు నిందితునికి జీవిత ఖైదు,100 ecchhatra రూపాయల జరిమానా విధించిన విధించిన జిల్లా జడ్జి శ్రీమతి శ్రీవాణి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ 2020 సంవత్సరంలో నిర్మల్ పట్టణం లోని వై.ఎస్.ఆర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ శివాడే మారుతి అనే వ్యక్తి, ఒక వివాహిత మహిళ విషయంలో గొడవ పడి, ఆ మహిళ యొక్క రెండవ భర్త అయిన కాంబ్లె కిషోర్ ముఖం పై,శివాడే మారుతి ఒక పెద్ద బండ రాయితో కొట్టడంతో తీవ్ర రక్త స్రావం అయి అక్కడికక్కడే కాంబ్లె కిషోర్ మృతి చెందాడు. ఇట్టి విషయం పై మృతుని భార్య నిర్మల్ రూరల్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణ సందర్భంగా సంబంధిత సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించిన తరువాత, నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి , నిందితుడికి జీవిత ఖైదు శిక్ష,మరియు 1000 రూపాయల జరిమానా విధించారు.

ఈ సందర్భంగా ఎస్పీ డా జి.జానకి షర్మిల మాట్లాడుతూ...

సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని ఎస్పీ తెలిపినారు.. నిర్మల్ పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు.

పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు.

నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. వినోద్ రావు మరియు విచారణ అధికారులు బి . శ్రీనివాస్ రెడ్డి (ఇన్స్పెక్టర్), బి.వెంకటేష్ (ఇన్స్పెక్టర్),కె.కృష్ణ కుమార్ (ఎస్ఐ) మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ అయిన ఎస్ఐ కె.రమేష్,ASI – డల్లు సింగ్, ప్రభాకర్ (HC), జె . సురేష్ PC లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మాజీ ముధోల్ శాసనసభ్యుల్ని కలిసిన బాసర అధికారులు



అమృత్ తెలంగాణ బైంసా న్యూస్ భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బాసర సరస్వతి దేవాలయం అధికారులు బాసర సరస్వతి అమ్మ ఆలయం లో శ్రీ శరన్నా వరాత్రి ఉత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలి అని ఆహ్వాన పత్రికను ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు భోస్లె నారాయణ్ రావు పాటిల్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే మరియు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# యూరియా క్యూ లైన్‌లో బీరు సీసాలు, బకెట్లు

భిక్కనూర్: అమృత్ తెలంగాణ: యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. క్యూ లైన్‌లో పాస్ బుక్‌లు, చెప్పులతో పాటు బీరు సీసాలు, బకెట్లు, మగ్గులు క్యూ లైన్‌లో పెట్టడం దర్శనమిచ్చాయి. మంగళవారం మండలంలోని లక్ష్మీదేవునిపల్లి, అంతంపల్లి గ్రామ సొసైటీలో యూరియా వస్తుందని సమాచారంతో.. ఒక్కసారిగా రెండు గ్రామాల రైతులు యూరియా కోసం తెల్లవారుజామునే తరలించారు. ఏ వస్తువు దొరుకుతే ఆ వస్తువును క్యూ లైన్ లో పెట్టారు. రెండు గ్రామాలకు కలిపి యూరియా తక్కువ రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని రైతులు మండిపడుతున్నారు.

# షబ్బీర్ అలీకి ఘనస్వాగతం పలికిన కంది శ్రీనివాస రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోబుధవారం జరిగే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ మైనార్టీల శాఖల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదిలాబాద్ కు చేరుకున్నారు. స్థానిక పెన్ గంగా అతిథి గృహం వద్ద ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి పుష్ప గుచ్ఛమందించి ఘనస్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు.


# అక్రమ నిర్మాణాల తొలగింపు

భిక్కనూర్: అమృత్ తెలంగాణ: పట్టణ కేంద్రంలోని శ్రీ రేణుకా మాత ఆలయ సమీపంలో ఉన్న కౌసల్య ఎంక్లేవ్ ఇటీవల కాలంలో నూతన వెంచర్ను ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కేటాయించిన 10% స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి సొంతానికి వాడుకుంటున్నాడని ఆర్టిఐ జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ ఫిర్యాదు మేరకు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ అక్రమ నిర్మాణాలను తొలగించి స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# పోషణ్ భీ పడాయి భీ 3 రోజుల శిక్షణా కార్యక్రమాలు.

అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 16: తేది 15- 9- 2025 నుండి17- 9-2025 వరకు అంగన్వాడి టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మెట్ పల్లి అర్బన్ రూరల్ ఇబ్రహీంపట్నం మండలం అంగన్వాడీ టీచర్లు శిక్షణ కార్యక్రమానికి హాజరవుతున్నారు డే- 1ట్రైనింగ్ లో నవచేతన(0- 3 సం పిల్లల) ప్లే బేస్డ్ లెర్నింగ్ ప్రారంభ బాల్య ప్రేరణ కోసం గృహసందర్శనలు సంరక్షకులకు శిక్షణ, నవచేతనలో140 యాక్టివిటీస్ గురించి సంరక్షణ యొక్క ప్రధాన భాగాల గురించి ఆధార్ శీలా(3- 6 సం పిల్లలు) పిల్లల ఆకాంక్షలను అర్థం చేసుకోవడానికి సమూహ కార్యకలాపాలు,బాల్యవిద్య యొక్క ప్రాముఖ్యత పై సమూహ చర్చ అభివృద్ధి రంగాల పరిచయం 1000డేస్ ప్రాముఖ్యత పై సమూహ చర్చ తల్లి పాల ప్రాముఖ్యత నవజాత శిశువు సంరక్షణ 0- 5 సం పిల్లల బరువులు పై అంశాలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం CDPO k\. మణెమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది ఇట్టి కార్యమంలో రెండు మండలాల అంగన్వాడి టీచర్లు,సూపర్ వైజర్ షమీ/సుల్తానా,ప్రతిభ DPA





ప్రశాంత్,Deo మానస, పాల్గొన్నారు.

# జాతీయ భాష హిందీ దేశాన్ని ఏకం చేసింది : ఎంపీ గోడం నగేష్







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జాతీయ భాష హిందీ దేశాన్ని ఏకతాటిపై తీసుకొచ్చి స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి జాతీయ సమైక్యతకు తోడ్పడిన భాష అని ఆదిలాబాద్ జిల్లాలో హిందీ పండితులు హిందీ సేవలో ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన హిందీ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సద్గురు పులాజి బాబా బోధనలపై సుకుమార్ పెట్కులే రాసిన ఒక వంద ఎనిమిది దొహేల హిందీ తెలుగు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకున్న హిందీ లెక్చరర్ సురేష్ సింగ్ అవార్డు అందుకున్నందుకు ఆయన్ని మరియు జిల్లాస్థాయిలో అవార్డులు అందుకున్న నలుగురిని అలాగే మండల స్థాయిలో అవార్డులు అందుకున్న ఐదుగురు సభ్యులను ఘనంగా సన్మానించారు. అదే విధంగా హిందీ కర దీపిక తయారు చేయడంలో సహకరించిన డిఆర్పిలు నలుగురుని సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనము, పాటలు, నృత్య పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అతిథులు శ్రీమతి చిట్యాల సుహాసిని రెడ్డి హిందీ డైలీ పత్రిక సంపాదకులు బి. సందేశ్, ప్రముఖ సాహితీవేత్త మధుబావలకర్ లు బహుమతులను అందజేశారు. హిందీ యొక్క గొప్పతనాన్ని గురించి వక్తలు వివరించారు.

నూతన కమిటీ నియామకం.

హిందీ భాషా సేవ సమితి నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మూడవసారి సుకుమార్ పెట్కులే, ప్రధాన కార్యదర్శిగా దత్తాత్రేయ ద్రోణాలే లతో పాటు ఇరవై ఒక్క మంది కార్యవర్గాన్ని ఎన్నుకోబడ్డారు. కార్యక్రమంలో చివరిగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ప్రముఖ సాహితీవేత్తలు హిందీ భాష మక్కువ తదితరు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించింది కమ్యూనిస్టులే.




అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 16: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించింది కమ్యూనిస్టులే అని సిపిఐ మండల కార్యదర్శి MD ఉస్మాన్ అన్నారు. తెలంగాణ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మెట్పల్లి లోని మున్సిపల్ కార్యాలయం వద్ద అమరవీరులకు సిపిఐ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. అమరవీరుల చిత్రపటాలకు MD ఉస్మాన్ తో పాటు మున్సిపల్ కార్మికులు విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగాఉస్మాన్ మాట్లాడుతూ ఆనాడు భూస్వాములకు రజాకారులకు ఎదురొడ్డి పోరాడిన కమ్యూనిస్టుల చరిత్ర ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు.ఆనాటి భూస్వాముల అకృత్యాలకు బలైపోతున్న రైతుల పక్షాన నిలిచి పోరాటాన్ని కమ్యూనిస్టు నాయకులు నడిపారని అన్నారు.ఆ పోరాటాల ఫలితంగానే సెప్టెంబర్ 17న తెలంగాణ భారత దేశంలో విలీనమైందన్నారు.ఈ నెల 17న తెలంగాణ విలీన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు బర్ల లక్ష్మణ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి






మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి పార్టీకి ఆహ్వానం ఇస్తున్న టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల తో సొంత గూటి చేరుకున్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత మాజీ డీసీసీ అధ్యక్షులు సాజీద్ ఖాన్ మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ అల్లూరి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు

# అక్రమ మట్టి రవాణా..టిప్పర్, జేసీబీ పట్టివేత

శంకరపట్నం: అమృత్ తెలంగాణ: శంకరపట్నం మండలం, కొత్తగట్టు గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం జరిపిన ఆకస్మిక తనిఖీల్లో, హుజురాబాద్ కు చెందిన వేణు, రంగాపూర్ గ్రామ నివాసి రాపోలు కుమార్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు ఈ తనిఖీల్లో మట్టి తవ్వకానికి ఉపయోగిస్తున్న ఒక జేసీబీ, ఒక టిప్పర్ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు శంకరపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ– “ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా మట్టిని తవ్వినా, రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





# ఇసుక మేట్లను పరిశీలించిన ఏఈఓ సంగీత

హుస్నాబాద్ : అమృత్ తెలంగాణ: హుస్నాబాద్ మండలంలో ఇసుక మేట్లతో రైతులకు నష్టం వాటిల్లుతుందని నవతెలంగాణలో వచ్చిన కథనానికి స్పందించిన ఏఈఓ సంగీత సోమవారం మీర్జాపూర్ గ్రామంలోని వరి పంట పొలాలను పరిశీలించారు. మీర్జాపూర్ క్లస్టర్ పరిధిలో 15 ఎకరాలు వరి పంటలో ఇసుకమేట్లు వేసినట్లు ఏఈఓ తెలిపారు.


# కెల్విన్ క్లైయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ



కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ %ఖు% అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా ప్రైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

# మళ్లీ షూటింగ్ కు సిద్ధమవుతున్న మహేష్


ఆర్ఆర్ఆర్ తర్వాత దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ29 టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై అంచనాలు తారా స్థాయిలో ఉండగా, ప్రపంచ వ్యాప్తంగా సంచలనాలు సృష్టించేలా రాజమౌళి దీన్ని తెరకెక్కిస్తున్నారు. కనీసం సినిమాను అనౌన్స్ కూడా చేయకుండానే ఎస్ఎస్ఎంబీ29ను మొదలుపెట్టి సెట్స్ పైకి తీసుకెళ్లి ఆల్రెడీ రెండు షెడ్యూల్స్ ను కూడా పూర్తి చేశారు రాజమౌళి. రెండు షెడ్యూల్స్ షూటింగ్ అయిపోయాక షూటింగ్ కు కాస్త గ్యాప్ ఇచ్చింది చిత్ర యూనిట్. ఈ గ్యాప్ లో ప్రియాంక చోప్రా మళ్లీ యూఎస్ వెళ్లగా రాజమౌళి తన డాక్యుమెంటరీ ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లారు. ఇక హీరో మహేష్ బాబు తన ఫ్యామిలీతో కలిసి వెకేషన్ కోసం రోమ్ కు వెళ్లారు. వెకేషన్ కు వెళ్తూ ఎయిర్‌పోర్టులో మహేష్ తన పాస్‌పోర్ట్‌ను అక్కడున్న ఫోటోగ్రాఫర్లకు చూపించిన



వీడియో నెటిజన్లను ఆకట్టుకోవడంతో పాటూ నెట్టింట వైరల్ కూడా అయింది. అయితే ఇప్పుడు మహేష్ తన వెకేషన్ ను ముగించేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్ కు వచ్చిన మహేష్ ఇప్పుడు మళ్లీ రాజమౌళి తో కలిసి సెట్స్ లో జాయిన్ అవడానికి రెడీగా ఉన్నారు. త్వరలోనే ఎస్ఎస్ఎంబీ29కు సంబంధించిన నెక్ట్స్ షెడ్యూల్ మొదలయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఈ సినిమాకు విజయేంద్ర ప్రసాద్ కథను అందించగా, ఫారెస్ట్ అడ్వెంచర్ గా ఎస్ఎస్ఎంబీ29 రూపొందుతుంది. ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో పృథ్వీ రాజ్ సుకుమారన్ కూడా నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఎస్ఎస్ఎంబీ29ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్ లో కె.ఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాను అనౌన్స్ చేస్తూ రాజమౌళి ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ఫిల్మ్ నగర్ లో వార్తలు వినిపిస్తున్నాయి.

# బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా?


చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత పూజాహెగ్డే ఎలాంటి పరిస్థితుల్లోకి వెళ్లిందో తెలిసిందే. తెలుగు అవకాశాలు కాదని మరి హిందీకి వెళ్లడంతో అక్కడ సీన్ ఒక్కసారిగా రివర్స్ అయింది. అవకాశాలు ఇచ్చినట్లే ఇచ్చి చేతిలో ఛాన్సులు లాక్కున్నట్లు కనిపించింది. వచ్చిన అవకాశాల్లో నటించిన అవి బాక్సాఫీస్ వద్ద నిరుత్సాన్నే మిగిల్చాయి. దీంతో చేతిలో కొత్త అవకాశాలు లేక..తెలుగు ఛాన్సులు రాక ఇబ్బంది పడింది. చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. కానీ దురదృష్టం వెంటాడుతుంటే చేసేదేముంటుంది? కమిట్ అయిన ప్రాజెక్ట్ అర్ధంతరంగా ఆగిపోవ డంతో మళ్లీ డైలమాలో పడాల్సిన పరిస్థితి కనిపించింది. సరిగ్గా ఇదే సమయంలో హిందీలో అయితే ఈ అవకాశం కూడా ఎంతవరకూ నిజమో అన్న సందేహం సైతం తనలో తనకి కలిగింది. ఉంటుందా? ఊడుతుందా? అన్నది సెట్స్ కి వెళ్లేవరకూ నమ్మకం పెట్టుకున్నట్లు కనిపించని పరిస్థితి. తాజాగా తన సంతోషాన్నంతటిని సోషల్ మీడియా లో షేర్ చేసుకోవడంతో ఛాన్స్ నిజమే అని ఖరారైంది. సినిమా షూట్ లో పాల్గొన్నట్లు అమ్మడు రివీల్ చేసింది. రెండు రోజులుగా సెట్స్ కి వెళ్తున్నట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాలో తానే హీరోయిన్ అని మరోసారి కన్ఫమ్ చేసుకుంది. వచ్చిన అవకా శాలు చేజారిపోతే



ఎలా ఉంటుందో? అమ్మడికి ఇప్పుడు బాగానే అర్ధమైంది. షూటింగ్ లో జాయిన్ అయ్యాను? అన్న విషయాన్ని పూజాహెగ్డే కెరీర్ లో ఇంత వరకూ ఏ సినిమా విషయంలో చెప్పలేదు.




# పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!



'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com